# మళ్ళీ చింతామణి కథ

— వంశీ



అద్దంలో ఆఖరిసారి తన అందాన్ని చూసుకుంది పంకజం.

పంకజం కన్నెపిల్ల కాదు.

ప్రతిబింబాన్ని పరిశీలనగా చూస్తున్న ఆమెలో నైరాశ్యం-భీతి-చింతన.

విధి గీసిన జాతకంలా కళ్ళలో ఎర్ర జీరలు—ఎండిన దానిమ్మ బెరడుల్లా నలిగిన చెంపలు-బల్లి చర్మం రంగులోకి మారిన పెదవులు-కరిగిన మంచి బొమ్మలాంటి తనువు.

యీ నలభై అయిదేళ్ళ తన జీవితం వృధా అన్పిస్తుంది ఆ క్షణంలో.

ప్రతిరోజూ ఆ టైముకి ఆమె కన్నె పిల్లలా అలంకరించుకునేది. కానీ, ఆ క్షణాన గతాన్ని తల్చుకుంటున్న ఆమెకి అంతులేని అసహ్యం పుడుతోంది.

'ఇన్నాళ్ళుగా తనని పోషిస్తున్న హరికథ దాసు నారాయణాచారిగారికి ఈనాటితో తిలోదకాలివ్వాలి' అనే కఠిన నిర్ణయంతో అద్దాన్ని నేలకేసి కొట్టింది. రేపట్నుంచి యీ అద్దంతో మరి పని లేదు.

తను కన్న కొడుక్కి-తనంటే విపరీతమైన అసహ్యం. యిన్నేళ్ళుగా తనని 'అమ్మా' అని ఎప్పుడూ సంబోధించి ఎరగడు.

ఆమెకి తెల్సు — కళావతుల కుటుంబంలో పుట్టి, కళంకితమైన తనకి జన్మించిన వాడు సభ్య సమాజంలో ఎలాంటి క్షోభ నొందుతున్నాడో. అందుకే వాడికి తనంటే అసహ్యం.

అందుకే తను మారిపోయిందా?

కాదు.

తనిలా ప్రవర్తించడానికి ప్రేరణ, ఈ రోజు శివాలయంలో ఉపనిషత్తులు బోధించిన స్వాములవారు.

"....భోగం, భాగ్యం ఇత్యాది సుఖాలు కాల్పనికతకి చెందినవి. మనం వెతకాల్సింది మోక్షం. అదే మన అంతిమ యాత్రలో తేజమై సాగనంపే దివ్య వాహిని...."

ఆ వాక్కులు పంకజం చెవుల్లో ఇంకా రింగ్ అవుతూనే వున్నాయ్. ఆ వాక్కులే ఆమెని కదిలించాయ్. అవే ఆమెకి జ్ఞానోదయం కలగజేశాయ్.

## 2

మరో వారం రోజులకి భూమి, ఇల్లు మొదలైన తనకున్న కొద్దిపాటి ఆస్తి గుట్టుగా బేరంపెట్టి అమ్మేసింది.

ఎలా తెల్సిందో నారాయణావారికి. ఆ రాత్రి పంకజం ఇంటికొచ్చి, "జనానికి తెల్సింది నిజమేనా?" అనడిగాడు.

"ఔను బాబుగారూ!" నమ్రతతో జవాబిచ్చింది పంకజం.

'ఏమిటీ ఈమెలో ఈ మార్పు?'

"ఏంచేద్దామని?"

"ఏదో తీరానికి చేరుకోవాలని ఆశ."

"ఏమిటిలా అర్థాంతరంగా...?"

"సమయం అనన్నం కాబోతోందని అన్పించింది."

"తాళికట్టినవాడే భర్త అంటావా పంకజం?"

"అలా ప్రశ్నిస్తున్నారెందుకు?"

"ఇలా తెంచుకుపోతున్నందుకు."

"ఆజన్మాంతం మీ దాసిని బాబుగారూ! ఎడబాటు ఒక్క శరీరాలకే."

"వస్తాను పంకజం."

"మంచిది బాబూ! కడ వూపిరి విడిచేవరకూ తమరినే స్మరించుకుంటాను."

## 3

వాడి కోసం ఎదురుచూస్తోంది పంకజం. ఈ రాత్రికి తన కొడుకు వస్తాడు.

యీసారి వాడు సంతోషించి తీరతాడు.

వాడికి తనమీదున్న అసహ్యమల్లా అదేగా- దాన్ని తను శౌశవం చేసుకుంది. ఇక హాయి!

వాడితో ప్రతిపాదనలు జరిపి,


# శ్రీ బాలాజీ వైద్యశాల

## సెక్స్ స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడీ గుడివద్ద, ఫోన్: 551, తెనాలి (ఎ.పి.)

బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాస్-17

## దీర్ఘవ్యాధులకు వుత్తమ సిద్ధ వైద్యము



హస్త ప్రయోగంవల్ల, అతి సంభోగము వలన అంగము చిన్నదై అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక్క డోస్‌తో ఎన్నడూ, కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి విచ్చును. అసంతృప్తిచెందు స్త్రీ, పురుషులు వాడదగినది-స్వస్థులు.) హెర్నియా (గిలక) కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి.

క్షయ, ఉబ్బస వ్యాధులకు వుచిత వైద్యం - రండి.

బ్రాంచీలు :- తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరువబడును.

వెంటనే వెళ్ళిపోవాలి. ఈ వూరు విడిచి వాడితో వెళ్ళిపోవాలి.

వాడు పెళ్ళి చేసుకోవాలి. వాడి పెళ్ళాన్నీ-పిల్లల్నీ అందర్నీ యీ కళ్ళతోనే చూడాలి తను. అనంతరం మలినమై జీర్ణమవుతున్న యీ శరీరాన్ని యే కాశీలోనో నాశనం చేసుకోవాలి. ఆ దైవంలో లీనం కావాలి.

## 4

రాలేదు ఆ రాత్రి. మరుసటి దినం సాయంత్రానికి వచ్చాడు.

"కాళ్ళు కడుక్కో బాబూ— భోంచేద్దువుగాని." అందా తల్లి ఆప్యాయంగా.

"చేసే వొచ్చాను."

"పోనీ పాలు తాగు."

"యీ రాత్రికి ఏమీ అవసరం లేదు." అని దక్షిణంవేపు గదిలోకి వెళ్ళిపోయాడు.

'యీ రాత్రి బాబుతో మాట్లాడెయ్యాలి' అనుకుంది.

కానీ-కాసేపటితో అధైర్యం, బలహీనత. ఏమీ చెయ్యలేకపోయింది. 'పోన్లే వుదయం' అనుకుని నిద్ర కుపక్రమించింది.

## 5

తెల్లవారుజాము వెళ్ళిపోయాడు చెప్పకుండా.

యీ విషయం ఆమెని చాలా బాధించింది.

సరే—

ఆలోచించి, ఆలోచించి తనే వో నిర్ణయాని కొచ్చేసింది. అది- 'నేనే వాడి దగ్గరకి వెళ్ళాను. నేను ఆత్మాభిమానం చంపుకు వెల్తున్నానని బాధపడక్కర్లేదు. నేను వాడితల్లిని. అదీమాతో వెళ్ళగల్ను.'

మధ్యాహ్నానికి సామాను ఎడ్ల బండిలో ఎక్కిస్తూ దక్షిణం గదిలోకెళ్ళి. సందువా పెట్టి తెరిచిన తను మొదట విస్తుపోయి, అనంతరం మూర్ఛపోయింది.

ఆ సందువా పెట్లో తను పెట్టిన పొలం, ఇల్లూ అమ్మిన తాలూకు సొమ్ము లేదు. వాడు తీసుకెళ్ళిపోయాడు.

## 6

ఆ రోజు తరువాత మళ్ళీ ఎప్పుడూ రాలేదు వాడు.

కానీ, కొద్ది రోజుల తర్వాత వో వార్త విన్నది—

తను శరీరాన్ని విక్రయించి జనాన్ని మోహపు విసురుల్తో మోసం చేసి సంపాదించిన ఆ సొమ్ముని పట్నంలో మరో శరీరం అమ్ముకునే స్త్రీకి ఇచ్చివాడు మోసపోయాడని. ●